వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 25 ఏప్రిల్ 2025

# సత్వర పరిష్కారం చూపాలి

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**చిన్నమండెం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :**



అధికారులు అర్జీదారులకు సత్వర పరిష్కారం చూపి వారికి న్యాయం చేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ కార్యక్రమాలకు వస్తుంటారని ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అధికారులు అప్పటికప్పుడే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. అధికారులు ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.

# ఉగ్రదాడులపై ఉక్కు పాదం మోపాలి

**ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

కాశ్మీర్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని గురువారం ప్రొద్దుటూరులోని స్థానిక శివాలయం సెంటర్ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ర్యాలీగా పాల్గొని కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నెంబర్ డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, అంకాల్ కొండయ్య,బొర్రా రామాంజనేయులు, బిజెపి నాయకులు హరినారాయణ, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



# తాగునీరు సమస్య తలెత్తకుండా చూస్తాం

**ఉపాధి హామీ పథకం మరింత పకడ్బందీగా నిర్వహించాలి... ఉపాధి హామీ పథకంలో ఎవరైనా అవకతోకలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**





**లక్కిరెడ్డిపల్లి, ఏప్రిల్ 24; ప్రభాత వార్త**

మండలంలో 2.53 కోట్ల రూపాయలతో కొత్త బోర్లు వేయించి కుళాయిల ద్వారా త్రాగునీరు అందించామని ఈ వేసవిలో గ్రామాలలో ఎక్కడే గాని త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూస్తామని రాష్ట్ర రోడ్డు రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు గురువారం స్థానిక ఎంఎడీవో సభా భవనంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 175 నియోజక వర్గాలలో ని రాయలసీమ ప్రాంతాల్లో అత్యధిక వర్షపాతం తక్కువగా ఉన్న నియోజక వర్గాలు రాయచోటి, తంబళ్లపల్లి, పీలేరు నియోజకవర్గాలని ఈ ప్రాంతాలలో వర్షపాతం చాలా తక్కువగా ఉందని వర్షాలు సకాలంలో కురవక ఒక్కొక్క బోరు 1200 అడుగులు వేసిన నీటి జాడ కనిపించలేదన్నారు ప్రతి గ్రామంలో 3 నుంచి 4 బోర్లు వేశామని అందులో ఒక్క బోరు నీరు పడితే మూడు బోర్లు ఫెయిల్ అయితున్నాయి అన్నారు. వ్యవసాయం పక్కన పెడితే తాగునీరుతో 6 మండలాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అయినా ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి ప్రజలకు తాగునీరు సమస్య తీరుస్తామన్నారు . 86 వర్కులు డి ఎం ఎఫ్ గ్రాండ్ లో వర్కులు మంజూరు మంజూరు చేసి గ్రామీణ రోడ్లు సిసి రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. రాయచోటి నియోజకవర్గం లోని 6 మండలాలకు ఆగని అందించేందుకు ఒక ప్రైవేటు ప్రాజెక్టు అందుబాటుకు తెస్తావని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చామని ఆ హామీని నెరవేరుస్తామన్నారు. వెస్టర్న్ రాయలసీమలోని చిత్తూరు జిల్లా లో నీ తంబళ్లపల్లి, పుంగనూరు పీలేరు, రాయచోటి ప్రాంతాలకు ఇంటింటికి కులాయిల ద్వారా తాగునీరు అందిస్తామన్నారు అందిస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 22,00 కోట్ల రూపాయలతో టెండర్ కి పిలిచామని నెలలోపు పనులు ప్రారంభిస్తామన్నారు . నియోజకవర్గంలోని 950 పల్లెలకు గాను 750 పల్లెలకు జల్ జీవన్ పథకం ద్వారా తాగునీరు అందిస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో అక్రమాలు చోటు చేసుకుంటే సహించేది లేదన్నారు అలాగే విద్యుత్ అధికారులు రైతులు దరఖాస్తులు చేసుకుంటే వారికి వెంటనే ట్రాన్స్ఫర్లు అమర్చాలన్నారు లక్కిరెడ్డిపల్లె మండలంలో కొత్త సబ్ స్టేషన్కు ప్రణాళిక తయారు చేశామన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించి పిల్లలకు కిట్ అందిస్తామన్నారు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని వచ్చే విద్యా సంవత్సరం నుంచి నియమిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉషారాణి తాసిల్దార్ శ్రీనివాసులు ఆర్డబ్ల్యూఎస్ డీఈ దివ్య ఎంఈఓ లు చక్కరే నాయక్ వెంకటసుబ్బయ్య , విద్యుత్ శాఖ అధికారి హరినాథ సయ్యద్ అమీర్, వెంకటనారాయణ రెడ్డి, శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# విద్యార్థులకు క్యాష్ ప్రైజ్ అందజేసిన మంత్రి



**రాయచోటి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రాయచోటి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి 202425 అకాడమిక్ ఇయర్‌లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థినులకు క్యాష్ ప్రైస్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకున్నట్లైతే వారికి మరిన్ని ప్రోత్సాహక బహుమతులు ఇస్తానన్నారు. వీరబల్లి మండలం, పెద్దవీడు గ్రామం, జడ్పీ హైస్కూల్లో చదువుతున్న మేఘన పదవ తరగతిలో 595 మార్కులు, మరియు మదనపల్లె మండల పరిధిలోని నేరుగట్టుపల్లె జడ్పీ హైస్కూల్ విద్యార్థిని బి. ధనుశ్రీ 591 మార్కులు సాధించడంతో వీరిద్దరికీ మంత్రి వర్యులు క్యాష్ ప్రైస్ అందజేశారు.

# తంబళ్లపల్లె కోనేరు మరమ్మత్తులతో మహర్దశ.



**తంబళ్లపల్లె ఏప్రిల్ 24 ప్రభాతవార్త ః**

మండలకేంద్రం నడిబొడ్డులో వెలసిన విశాలమైన కోనేరు ఒకప్పుడు టిఎన్ కుటుంబీకుల ఆలనా పాలనలో ఓ వెలుగు వెలిగింది. కోనేరులో నిత్యం నీరుండి ఆహ్లాద కరమైన వాతావరణం ఉండేది. ప్రతి కార్తీక పౌర్ణమి రోజున వందలాది మంది మహిళలు దీపోత్సవంతో కళకళలాడేది. శ్రీరామనవమి, దసరా పండుగకు రామాలయంలోని శ్రీరామచంద్రుడు ఈ కోనేరులో వేలాదిమంది భక్తులతో జరిగే తెప్పోత్సవం కనివిని ఎరుగని రీతిలో జరిగేది.అంతటి ప్రాభవం కలిగిన కోనేరు నేడు నీరు లేక మట్టితో పూడిపోయి చెత్తాచెదారం, పిచ్చి మొక్కలతో అడవి ప్రాంతాన్ని తలపిస్తోంది. గత ఏడాది ఈ కోనేరు శుభ్రం చేయడానికి ఉపాధి హామీలో కొంతమేర శుభ్రం చేయగలిగారు. అయితే పూర్తిస్థాయిలో పూడికతీత, చెత్తాచెదారం తొలగించాలని ప్రజల సూచన మేరకు గురువారం ఉపాధి హామీ క్వాలిటీ కంట్రోలర్ ఈఈ విజయ్ భాస్కర్, ఉమామహేశ్వర్, ఏపీవో అంజనప్ప, ఈసీ మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ లు పరిశీలించి కోనేరు శుభ్రం చేయడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కోనేరు ఉపాధి హామీలో శుభ్రం చేస్తే పూర్వవైభవం సంతరించుకొని అలనాటి టిఎన్ కుటుంబీకుల ఆశయం నెరవేరుతుందని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# మున్సిపాలిటీలో ప్రతి సమస్యను పరిష్కరిస్తాం



మున్సిపాలిటీ 8,9 వార్డు ప్రజలతో జగన్మోహన్ రాజు



అల్లూరు గంగమ్మ జాతరలో చమర్తి

**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

రాజంపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 8,9 వార్డుల పరిధిలోని ప్రజలు పలు సమస్యలను స్థానిక నేతల ద్వారా జగన్మోహన్ కలిసి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేటలో ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ప్రజలకు మోలిక సదుపాయాలు కల్పిస్తూ, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కావలసిన సమస్యల పరిష్కారానికి అధికారులతో వెంటనే మాట్లాడి సమస్యలు పరిష్కారం చూపుతామన్నారు. అలాగే ప్రజలకు కావాల్సిన రేషన్ కార్డులు, విద్యుత్, రోడ్లు, త్రాగు నీరు ,భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతామని ఆయన తెలియజేశారు. ఇల్లు లేని పేద ప్రజలకు ఇంటి పట్టాతోపాటు, ఇల్లు కట్టించేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్యను తమ సమస్యగా భావించి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 8,9వార్డు నేతలు రెడ్డయ్య నాయుడు , అంజిబాబు, పీరు , రామచంద్రయ్య ఆచారి, పట్టణ అధ్యక్షుడు దగ్గుబాటి సుబ్రమణ్యం నాయుడు, వార్డు పరిధిలోని పలువురు మహిళలుమహిళలు ,తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు. మన్నూరు గంగమ్మను దర్శించుకున్న జగన్ రాజురాజంపేట పట్టణం మన్నూరు గంగమ్మ జాతరలో గ్రామ దేవతను జగన్మోహన్ రాజు దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకున్నారు.గంగమ్మ తల్లి ప్రజలను చల్లగా చూడాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఇడిమడకల కుమార్, నారదాసు మధు,టిడిపి రాజంపేట రూరల్ అధ్యక్షుడు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు,కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి. రాజంపేట టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్. వాణిజ్య విభాగం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, తెలుగు యువత నాయకులు పాండురాజు, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం

**కార్డన్ సెర్చ్‌లో 34 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**



**ముద్దనూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**

పట్టణ పరిధిలోని ఎల్లం కాంపౌండ్, ఎస్ వి గిరి కాలనీలో గురువారం తెల్లవారుజామున జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జమ్మలమడుగు డిఎస్పి పర్యవేక్షణలో స్థానిక సిఐ దస్తగిరి, ఎర్రగుంట్ల సీఐ నరేష్ బాబు, కొండాపురం సీఐ మహమ్మద్ రఫీ సమక్షంలో కాలనీలో అనుమానస్పద ఇంటి ఆవరణలో క్షుణ్ణంగా పరిశీలించి ద్విచక్ర వాహనాల కు సరైన పత్రాలు లేనందున 34 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి స్టేషన్ కు తరలించినట్లు సిఐ తెలిపారు. ప్రతి ఒక్కరూ వాహనాలను నడుపుతున్నప్పుడు లైసెన్స్, వాహనం యొక్క అనుమతి పత్రాలు తప్పనిసరిగా తమ దగ్గర ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి, వాహనానికి సంబంధించిన పత్రాలను తమ దగ్గర ఉంచుకోవాలని వివరించారు. మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలపై ప్రజలలో అవగాహన కల్పించడానికి ఉన్నతాధికారులు కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా అనుమానస్పదంగా పరిసరాలలో తిరుగుతూ ఉంటే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండాపురం ఎస్సై ప్రతాప్ రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాసులు, డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ నందు మంత్రి మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి విభిన్న ప్రతిభావంతులకు ట్రైసైకిల్స్ వినికిడి యంత్రాలు వీల్ చైర్స్ తదితర పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి గతంలో ఎన్నడూ లేని విధంగా ట్రైసైకిల్స్ వినికిడి యంత్రాలు వీల్‌చైర్స్ వంటి పరికరాలను వారికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పరికరాలన్నీ విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే రోజులలో అర్హత ఉన్న వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విభిన్న ప్రతిభావంతులు సమాజంలో ఎవరికీ తక్కువ కాదని వీరిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రతి వ్యక్తిలో ఒక ప్రత్యేకత, నైపుణ్యం ఉంటుందని, విభిన్న ప్రతిభావంతులలో ఎంతో నైపుణ్యం గలవారు ఉన్నారని అన్నారు. సమాజంలో ఉన్నత స్థాయిలో జీవించుటకు విభిన్న ప్రతిభావంతులకు వైకల్యం అడ్డుకాదని పట్టుదలతో కృషి చేస్తే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రభుత్వం వీరికి అందించే పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 243 మంది విభిన్న ప్రతిభావంతుల విద్యార్థిని విద్యార్థులకు ట్రైసైకిల్స్ వినికిడి యంత్రాలు వీల్ చైర్స్ తదితర పరికరాలు అందజేయడం జరిగిందన్నారు. ఇంకా అర్హత ఉన్న వారందరూ తమకు తెలియజేస్తే వెంటనే వారికి కావలసిన పరికరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# సురక్షిత తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యం

**వేంపల్లె ఏప్రిల్, 24 ప్రభాతవార్త:**

ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడమే ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ని ఆయన ప్రారంభించారు. అనంతరం నీటి ఎద్దడి కారణంగా ఎండిపోతున్న తమలపాకు తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేంపల్లె పాపాఘ్ని నదికి త్వరలోనే కృష్ణా జలాలు తీసుకు వస్తామని, నియోజక వర్గంలోని దాదాపు చెరువులకీ నీటితో నింపామని, మిగిలి ఉన్న చెరువులను నింపకుండా యుద్ధ ప్రాతిపదికన నందిపల్లి చెరువుకీ నీటితో నింపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో నందిపల్లి చెరువు నుంచి పాపాఘ్ని నదికి నీటిని పారుదల చేస్తామన్నారు. పాపాఘ్ని నదికి నీరు వస్తే త్రాగు, సాగునీటికి ఇబ్బంది ఉండదన్నారు. ఎండిపోతున్న పంటలకు నీరు అందించి కాపాడుతామని, అలాగే జరిగిన తమలపాకు తోటల నష్టాన్ని కలెక్టర్ కీ నివేదిక ఇచ్చి పరిహారం అందేలా ప్రయత్నం చేస్తామన్నారు. అంతేకాకుండా వేంపల్లె ప్రధాన రోడ్లు పూర్తి చేస్తామని, ఈ విషయాన్ని సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి కంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, రామగంగిరెడ్డి, శేషారెడ్డి, పివి రమణ, ఎద్దుల కొండ్రాయుడు, తెలంగాణ వలి, నాయకులు బాలకృష్ణారెడ్డి, వేమాకుమార్, మహమ్మద్, డక్కారమేష్, జబిబుల్లా, మడకశ్రీను, ఎడాల రామచంద్ర, భాస్కర్, మాబుషరీఫ్ షరీఫ్, డా.కరిముల్లా, ఫయాజ్, పీరా, తక్కెల షరీఫ్, రఘునాథరెడ్డి రాజానాయక్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా, జనసేన నేత డా.దాసరి రవిశంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

చాపాడు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త..



స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనం నందు గురువారం పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షుడు లక్ష్మయ్య మాట్లాడుతూ స్థానిక వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంలో పంచాయతీరాజ్ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తాయ న్నారు. అదే విధంగా గ్రామీణ అభివృద్ధిని ప్రోత్స హించడంతోపాటు, సామాజిక సాధికారత లో వీటి పాత్ర ప్రజలకు తెలియజేయడం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈవోపీఆర్డి రాధాకృష్ణ వేణి మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్నగ్రామ స్వరాజ్యం పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ జగదీశ్వర్ రెడ్డి, సర్పంచ్ మహబూబ్బీ, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, సీనియర్ సహాయకులు విష్ణు, కంప్యూటర్ ఆపరేటర్ రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికునికి నివాళులర్పించిన మాజీ సైనికులు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 24 ప్రభాతవార్త :



జమ్మలమడుగు నియోజకవర్గ కన్నేలూరు గ్రామానికి చెందిన మాజీ సైనికుడు ఎం బాల నారాయణ రెడ్డి (87) అనారోగ్య కారణాలవల్ల స్వర్గస్తులైన విషయము తెలుసుకొని డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నేట్ల బాల వీరా రెడ్డి మరియు అసోసియేషన్ సభ్యులు, మాజీ సైనికులు బుధవారం కన్నేలూరు చేరుకొని ఆయన పార్తివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు చట్టపరంగా రావలసి ఆర్థికపరమైన, సామాజికపరమైన మరియు వ్యక్తిగత ప్రయోజనాలను తెప్పిస్తామని అదేవిధంగా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షుడు నేట్ల బాల వీరా రెడ్డి ,జనరల్ సెక్రటరీ ట్రెజరర్ కె శాంబ శివారెడ్డి, మెంబర్స్ మోహన్, శింగమ్ శివా రెడ్డి, కేశవరెడ్డి, శివారెడ్డి, దేవదాస్, జయన్నా, గురివిరెడ్డి, శివారెడ్డి మాజీ సైనికులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ ఉగ్రవాద దాడిలో మృతులకు నివాళులు

పీలేరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త:



కాశ్మీర్ ఉగ్రవాద దాడిలో మృతులకు పీలేరు ముస్లిం జమాత్, ఎంఆర్పిఎస్ ఆధ్వర్యం లో శాంతియుతంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా గురువారం రాత్రి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పీలేరు పట్టణంలోని ముస్లిం మతపెద్దలు వివిధ పార్టీల నాయకులు ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు సంయుక్తంగా మైనపు వత్తులు వెలిగించి మృతులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీలేరు పట్టణంలోని 22 మసీదుల ముత్తవల్లీలు, ఇమాములు , మత పెద్దలతో పాటు ముత్తవల్లీలు కేవస్ అల్లావుద్దీన్, నయాజ్ మోలా, హఫీజ్ బేగ్, పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా, షాకీర్ హుస్సేన్, ఎంఆర్పిఎస్ అన్నమయ్య జిల్లా సీనియర్ నాయకులు పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, మైనార్టీ లు సైఫుల్ల, రఫీ ,మహబూబ్ బాషా, ఇర్ఫాన్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు నరసింహ, రాజేష్, రాము, గంగాధర, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యం పంచాయతీ రాజ్ ధ్యేయం

సుండుపల్లె, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను డిప్యూటీ ఎంపీడీవో సురేష్ బాబు నిర్వహించారు. అనంతరం తన సిబ్బందితో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఏప్రిల్ 24 న జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని దేశమంతా నిర్వహిస్తారని, ఏప్రిల్ 24, 1993 సంవత్సరంలో 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 అమల్లోకి వచ్చిందని తెలిపారు. ప్రజా సేవలలో స్థానిక స్థాయిలో త్రాగునీరు, పారిశుద్ధం మరియు ప్రజారోగ్యం వంటి ముఖ్యమైన సేవలను అందించడంలో ఈ పంచాయతీరాజ్ సంస్థలు దోహదపడతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ స్వర్ణలత, సిబ్బంది మరియు పంచాయతీ సెక్రటరీలు రామరాజు రామచంద్ర, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ ప్రకటనతో నిరుద్యోగులలో ఆనందం

లక్కిరెడ్డిపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

రాష్ట్రంలోని నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ప్రకటన వెలువలనుతో చాలామంది నిరుద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన లక్కిరెడ్డిపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలలో వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకున్నారని మా ప్రభుత్వం అలా కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ వదిలామని వచ్చే జూన్ మాసంలో ప్రతి బడిలోనూ ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడును నియమిస్తామని ఆయన అన్నారు అంతేకాకుండా నాణ్యమైనా యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు నోటి పుస్తకాలు అందిస్తామన్నారు ఏపీలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన అన్నారు ప్రతి నిరుపేదనికి పక్కాగృహం 4:25 లక్షల రూపాయలు అందిస్తున్నామన్నారు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంకన్న మండల యువ నాయకులు కొలిమీ పకీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సద్వినియోగం చేసుకోవాలి

మైదుకూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:




ప్రొద్దుటూరు ఇస్కాన్ సమ్మర్ కల్చరల్ క్యాంపు మైదుకూరులో నిర్వహించడానికి నారాయణదాసు తెలిపారు. మీడియాతో మాట్లాడుతూ మానవ జీవిత ప్రయాణం లో ఉన్నత లక్ష్యాన్ని సాధించుటకు అతి సరళమైన శిక్షణ విధానము భగవద్గీత శ్లోకాలు, నీతి కథలు, ధ్యానం, క్రీడలు, నృత్యం, వాటిపై శిక్షణ కాలము ఏప్రిల్ 28 నుండి మే 10/2025 వరకు ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుండి 12 గంటల వరకు జరుగుతాయి. అర్హత 6,7,8,9 వ తరగతి బాల బాలికలు పాల్గొనవచ్చు, అంతేకాకుండా బాలబాలికలకు బహుమతులు ప్రధమ బహుమతి 5000 రూపాయలు, ద్వితీయ బహుమతి 2500, తృతీయ బహుమతి వెయ్యి రూపాయలు, వీటితోపాటు ఆరు ప్రోత్సాహక బహుమతులు కూడా ప్రదానం చేయనున్నారు. కార్యక్రమంలో బహుమతులు సేవకు సహకరించిన వారి స్వస్థలతో మే 18 వ తేదీ ఆదివారం విచ్చేసిన భక్తులందరి సమక్షమున విజయతలకు బహుమతులు ఇవ్వబడుతాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రవేశ రుసుము 100 రూపాయలు పరీక్ష సమయం మే 10వ తేదీ నిర్వహిస్తారు పరీక్ష విధానం భగవద్గీత శ్లోకాలకు 25 మార్కులు బహుళైచ్చిక ప్రశ్నలకు 25 మార్కులు మొత్తం 50 మార్కులకు నిర్వహించబడును. సమాన మార్కులు వచ్చిన విద్యార్థులకు భక్తుల సమక్షంలో లక్కీ డ్రా ద్వారా విజేతలను ఎంపిక చేయబడతారు. ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ఒక ఆధ్యాత్మిక కానుక, కోర్స్ కంప్లీటెడ్ సర్టిఫికెట్ ఇవ్వబడును. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరుసు షరీఫ్ కార్యక్రమానికి హాజరు కావాలి



చిన్నమండెం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈనెల 19వ తేదీ పెద్దమండెం మండలం, కలిచర్ల చెరువు దగ్గర జరిగే ఉరుసు ఉత్సవాలకు హాజరుకావాలని మంత్రివర్యులకు ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమానికి తప్పక హాజరు అవుతానని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి వారికి తెలిపారు.

## స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:



ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతను ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ శాఖ ద్వారా గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రాయితీల రూపంలో స్వయం ఉపాధి అవకాశాలు తక్షణమే కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలని ఏపీ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా నాగరాజు ఆధ్వర్యంలో గురువారం కడప కలెక్టరేట్ కార్యాలయంలో ఏపీ రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం నాగరాజు మాట్లాడుతూ ఒక వైపు ఉద్యోగం లేక మరో వైపు పెళ్లిల్లు కాక నిరుద్యోగ యువత చాలా ఇబ్బందులకు గురవుతూ అటు సొసైటీలో, ఇటు కుటుంబంలోనూ తీవ్ర ఒత్తిడికి గురై చాలా మంది నిరుద్యోగ యువత మనస్తాపంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తక్షణమే ప్రత్యేక చొరవ చూపించి వారికి అండగా ఉండాలన్నారు. స్పందించిన మంత్రి తక్షణమే నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించి వారికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.

## మే 10న జాతీయ లోక్ అదాలత్

కడప లీగల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వచ్చే నెల 10వ తేదీ శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా.సి.యామిని, సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబాఫకృద్దీన్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. మరింత సమాచారం కోసం 08562-258622 నంబరును అలాగే కడప.డీకోర్ట్స్.జీవీవో.ఇన్ మెయిల్‌ను సంప్రదించవచ్చన్నారు.

## మట్టి నమూనా సేకరణ

పెండ్లిమర్రి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:

మండలంలోని పెండ్లిమర్రి రైతు సేవా కేంద్రంలో మట్టి నమూనాలను శాస్త్రీయంగా సేకరించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి జి.పి.ఓబులేసు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఎకరా పొలంలో నేల రంగును బట్టి 3 నుంచి 4 చోట్ల 15 సె.మి లోతులో సేకరించి 4 బాగాలుగా విభజించి ఎదురెదురు భాగాలను తీసివేసి ఇలా రెండు మూడు సార్లు చేసి వచ్చిన మట్టిని కవరులో సేకరించి రైతు వివరాలు సేకరించి నమూనాలు భూసార పరీక్ష కేంద్రం ఊటుకూరుకు పంపాలని ఎరువుల వాడకం, భూసార పరీక్ష ఫలితాల గురించి వివరించారు. మండలంలో 324 మట్టి నమూనాలను సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన అధికారిణి వసంతకుమారి, రైతులు పాల్గొన్నారు.

### కర్ణాటక రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులతో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు

మదనపల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశానుసారం కర్ణాటక రాష్ట్ర హజ్ కమిటీ ముఖ్య నాయకులను ఇటీవల నియమితులైన రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆదేశానుసారం కర్ణాటక రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్, హాజీ జనాబ్ జిల్ఫికర్ అహ్మద్ ఖాన్, కర్ణాటక హజ్ కమిటీ సభ్యులు, ఎమ్మెల్సీ జబ్బార్ ముజాహిద్ తో రాయలసీమ మత పెద్దలు, హజ్ కమిటీ రాష్ట్ర సభ్యుడు పఠాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అదేవిధంగా త్వరలో పవిత్ర హజ్ యాత్రకు ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లే 1630 మంది హజ్ యాత్రికలకు కర్ణాటక ఎయిర్పోర్ట్ నుండి వెళ్ళే హజ్ యాత్రికలకు మౌలిక సదుపాయాలు, ఇతర సౌకర్యాలు ఏ ఇబ్బందులు లేకుండా కల్పించాలని కోరారు. రాయలసీమ జిల్లాల నుండి వచ్చే హజ్ యాత్రికులు కర్ణాటక నుండి వెళ్లే ప్రతి యాత్రికులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తామని వాళ్ల హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు సోహెల్ బాషా, సద్దాం హుస్సేన్, సర్కాజీ ఏజాజ్అహ్మద్ హాజీ అప్సర భాష. అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

### ఆల్ ఇండియా లేబర్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌కు సన్మానం

మదనపల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త



సన్మానిస్తున్న దృశ్యం

ఆలిండియా లేబర్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కలీం ఉల్లాను గురువారం మాల మహానాడు నాయకులు ఘనంగా సన్మానించారు. మదనపల్లి పట్టణంలోని మాల మహానాడు కార్యాలయానికి కలీమ్ ఉల్లా విచ్చేసిన సందర్భంగా మాల మహానాడు ఉపాధ్యక్షుడు గుండా మనోహర్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమల సుదర్శనం, రాయలసీమ కార్యదర్శి యమల చంద్రయ్య, మాల మహానాడు అధికార ప్రతినిధి మల్లెల మోహన్, ఎస్సీ సెల్అధ్యక్షులు రమణ, మాల మహానాడు నాయకులు అప్పయ్య, గంగరాజు, వెంకటరమణల పాల్గొన్నారు.

## దైవ దర్శనానికి వెళ్లి ఆర్టీసీ డ్రైవర్ మృతి

పీలేరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త:



దైవ దర్శనానికి వెళ్లి ఆర్టీసీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన పీలేరులో చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని బండ్ల వంకలో నివాసముండే దేవతి భాస్కర్ శెట్టి (డి.బి శెట్టి) (52)) తమ కుటుంబ సభ్యులతో ఒక మినీ వ్యాన్‌లో సోమవారం ఈనెల 21న పీలేరు నుండి బయలుదేరి కోటప్ప కొండ, మంగళగిరి, అమరావతి లోని పుణ్యక్షేత్రాలను దర్శించుకుని 22 సాయంత్రానికి అన్నవరం చేరుకుని అక్కడ విశ్రాంతి కొరకు ఒక ప్రైవేటు అద్దె భవనం(లాడ్జి) లో దిగారు అక్కడ విశ్రాంతి తీసుకుని అన్నవరం గుడికి వెళ్లి దైవదర్శనం అనంతరం తిరిగి రూమ్ కి చేరుకొని తిరుగు ప్రయాణంలో రూము ఖాళీ చేసి దిగి వచ్చే క్రమంలో 23వ తేదీ లాడ్జి రెండవ అంతస్తు నుండి కాలుజారి పడటంతో తమ కుటుంబ సభ్యులు హుటాహుటిన సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కొరకు తుని లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు అక్కడ చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచినట్లు తెలిపారు. ఈ మేరకు అన్నవరం పోలీసులు తుని లోని ప్రభుత్వ ఆస్పత్రి కి భాస్కర్ శెట్టి మృతదేహాన్ని తరలించి పంచనామా అనంతరం పోస్టుమార్టం చేసిన మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంటి యజమాని చనిపోవడంతో కుటుంబ భారం కష్టమవుతుందని తమ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఆదుకోవాలని భార్య అనిత కుమారి, కుటుంబ సభ్యులు బోరుణ వినిపిస్తున్నారు..

## మెడికల్ ఆఫీసర్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ

రామసముద్రం ఏప్రిల్ 24 ప్రభాతవార్త



మండల కేంద్రంలో నీ పీ హెచ్ సి మెడికల్ ఆఫీసర్ లీల పై వచ్చిన పలు ఆరోపణలకు సంబంధించి జిల్లా అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ శైలజ గురువారం రామసముద్రం పిహెచ్ సి లో విచారణ చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్, ల్యాబ్టె క్నీషియన్, స్టాఫ్ నర్సులు, ఏ ఎన్ ఎం లు మెడికల్ ఆఫీసర్ లీల పై పలు ఆరోపణలు చేస్తూ జిల్లా మెడికల్ ఆఫీసర్ కు పిర్యాదు చేసిన మేరకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి విచారణకు సంబంధించి నివేదికను ఉన్నతాధికారులకు అందించి, తప్పుచేసిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సైలజ తెలిపారు. ఇదిలాఉండగా మెడికల్ ఆఫీసర్ లీల పై వచ్చిన ఆరోపణలకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ భాషా గత వారం క్రితం మండల పర్యటనకు వచ్చినప్పుడు పి హెచ్ సి సిబ్బందితో విచారణ చేసారు. ఈ నేపథ్యంలో జిల్లా మెడికల్ ఆఫీసర్ విచారణ చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఈ కేవైసీ పూర్తి చేయండి : తహసిల్దార్

పీలేరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న తహసిల్దార్ భీమేశ్వరరావు

మండల వ్యాప్తంగా ఉన్న చౌక దుకాణాల్లోని లబ్ధిదారులకు ఈ కేవైసీ పూర్తి చేయాలని తహసిల్దార్ భీమేశ్వరరావు చెప్పారు గురువారం మండల పరిధిలోని రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఇంటింటికి రేషన్ బియ్యం పథకంలో ఎండియు వాహనాలు విధిగా ఆయా ఇళ్లకు వెళ్లి రేషన్ సరుకులు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. తిరగని ఎండియు వాహనాలకు వేతనాలు నిలిపివేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రతినెల 15వ తేదీ వరకు ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు ,తూకాలు తేడా వచ్చిన నిత్యావసర సరుకులు పంపిణీలు చోటు చేసుకున్న కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తహసిల్దార్ హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి విజయ్ కుమార్ రెడ్డి, చౌక దుకాణ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

గాలివీడు, ఏప్రిల్ 24(ప్రభాతవార్త):



శారీరక లోపాలున్న ప్రభుత్వ పాఠశాలల దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసినట్లు ఐఈఆర్‌పీలు కలందర్ తెలిపారు. గురువారం రాయచోటిలోని బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపకరణాల పంపిణీలో భాగంగా 2024-25 సంవత్సరానికి గాను గాలివీడునుండి వై.జోష్ణవి, సిద్దార్థరాజు, టి.జోహిత్, ఎం.చైత్ర, ఎం.అనిల్‌కుమార్‌నాయుడు, పీ ఓంప్రియారెడ్డి ఆరుగురు దివ్యాంగులకుమంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారన్నారు. అందులో భాగంగా వీల ఛైర్లు, వినికిడి యంత్రాలు తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ ఉపకరణాలు దివ్యాంగుకలు నిత్యజీవితంలో సద్వినియోగం చేసుకోవాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పీ కృష్ణవేణి పాల్గొన్నారు.

## వీఆర్‌ఓపై దాడిఘటనపై డీఎస్పీ విచారణ

గాలివీడు, ఏప్రిల్ 24(ప్రభాతవార్త):



పందికుంట వీఆర్‌ఓ జయన్నపై జరిగిన దాడి ఘటనలో రాయచోటి డీఎస్పీ ఎస్. మహేంద్ర విచారణ చేపట్టారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆయన తహసీల్దార్ భాగ్యలత, సిబ్బందితో సమావేశమై దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత వీఆర్‌ఓపై కలిసి దాడి జరిగిన ప్రదేశంలో దాడి ఎలా జరిగిందన్న విషయంపై క్షుణ్ణంగా పరిశీలించి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. ఈ దాడి ఘటనలో సాక్షులుగా ఉన్న సిబ్బందిని వేరువేరుగా ఒక్కొక్కరిని విచారించి సమాచారం తీసుకున్నారు. ఇదిలా ఉండగా ఈ కేసులో నిందితులుగా ఉన్న వెటర్నరీ అసిస్టెంట్ హేమసుందర్‌రెడ్డి ఆయన తండ్రి రామచంద్రారెడ్డిపై ఇదివరకే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, ఆర్ఐ బాలాజీ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

పీలేరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త :



వైయస్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హరి ప్రసాద్ రెడ్డిని నియామకం చేసినట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియామక ఉత్తర్వులను బుధవారం విడుదల చేసింది. 2004 నుంచి శ్రీ వెంకటేశ్వర విద్యాలయం వేదిక విద్యార్థి రాజకీయాలలో హరిప్రసాద్ రెడ్డి కీలక పాత్ర పోషించారు, 2004లో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులుగా, 2007 ఎన్ ఎస్ యు ఐ ఉమ్మడి రాష్ట్ర కోఆర్డినేటర్ గా, 2009 సమైక్యాంధ్ర ఉద్యమంలో రాయలసీమ జేఏసీ కన్వీనర్ గా, ఆ తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో 2014 నుంచి 2018 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా, 2018 2022 సంవత్సరంలో రాయలసీమ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రీజినల్ కోఆర్డినేటర్‌గా ఆయన సమర్థవంతంగా తన సేవలు అందించారు. ఈ సందర్భంగా వి .హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం నిర్విరామ కృషి చేస్తానని తెలిపారు.

## ఉగ్రవాదుల దాడి ద్వేషపూరిత చర్య

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :

పహల్గామ్ ఉగ్రవాదుల దాడి ద్వేషపూరిత చర్య అని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ త్యాగరాజరెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాయి ప్రసాద్, కోశాధికారి డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం వారు రెండు రోజుల క్రితం పహల్గామ్ లో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరమత సహనం నేర్పలేని ఏ మతమైన, ఏ దేవుడైనా దేవుని పేరుతో నిస్సహాయులను చంపమని ఏ దేవుడు చెప్పలేదని వివరించారు. దాడికి ముందు కతిమా చదవమని బలవంతం చేసి వారి మతాన్ని తెలుసుకొని కాల్పులు జరపడం చాలా హేయమైన చర్య అన్నారు.

## ముబారక్‌ను ఆర్థికంగా ఆదుకోండి

పీలేరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

పీలేరు రాయచోటి మార్గమధ్యంలోని సంబేపల్లి వద్ద ఈనెల 7వ తేదీన జరిగిన కారు ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న అటెండర్ తో పాటు పీలేరు తాసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ముబారక్ (30) కూడా తీవ్రంగా గాయపడి తిరుపతి సాయి సుధా వైద్యశాలలో చికిత్స పొందుతూ ఉన్నాడు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే స్థానిక తహసిల్దార్ భీమేశ్వరరావు స్పందించి క్షతగాత్రులు ముబారక్ ను అంబులెన్స్ లో తిరుపతికి తీసి వెళ్లి వైద్యశాలలో చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా రెవెన్యూ యంత్రాంగం ముబారక్ భాష కు సుమారు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిసింది. క్షతగాత్రుడు నిరుపేదవాడు గత 6 సంవత్సరాలుగా కంప్యూటర్ ఆపరేటర్ గా తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది రాజకీయ నాయకులు తమకు తోచిన నంతా ఆర్థిక సహాయాన్ని 7416358416 పంపగలరు.

## ప్రకృతి వ్యవ సాయ కన్వర్జెన్సీ సమావేశం.

పెనగలూరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త



శ్రీ అవధూత కాశినాయన మండలంలో ప్రకృతి వ్యవసాయ విభాగంలో కన్వర్జెన్సీ మీటింగ్లో భాగంగా ఈ రోజు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వెలుగు డిపార్ట్మెంట్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వారి ఆధ్వర్యంలో మండల కన్వర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మామిళ్ళ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విభాగంలో జరిగే ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ కు మూడు డిపార్ట్మెంట్స్ సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల డివిజన్ మురళీధర్ రెడ్డి, జయలక్ష్మి, వీరాంజనేయులు మరియు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతును తదితరులు పాల్గొనడం జరిగింది.

## కొవ్వొత్తులతో నిరసన

లక్కిరెడ్డిపల్లి, ఏప్రిల్ 24 ; ప్రభాత వార్త



నిరసన తెలుపుతున్న బీసీ నాయకులు

ఇటీవల జమ్మూ కాశ్మీర్ పహాల్గమా ప్రాంతంలో ఉగ్రవాదులు అత్యంత దారుణంగా చంపారని వారి ఆత్మకు శాంతి కలగాలని బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయభాస్కర్ బిజెపి సీనియర్ నాయకుడు కృష్ణలు పేర్కొన్నారు దాడులకు నిరసనగా గురువారం సాయంత్రం కొవ్వొత్తులతో సంతాపం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదులు చాలా అన్యాయంగా పసిపాపలు అని చూడకుండా ఇష్టానుసారం కాల్చి చంపడం చాలా దారుణం అన్నారు ఉగ్రవాదులను పట్టుకొని ఉరితీయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం బీసీ నాయకులు బస్వయ్య గురు స్వామి రమణయ్య ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే మండల సర్వసభ్య సమావేశం

పుల్లంపేట; ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)

పుల్లంపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు జరగనుందని ఎంపీడీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో గురువారం తెలియజేశారు. ఉదయం 10:30 గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుంది ఈ సమావేశానికి మండలాధ్యక్షులు జడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులు తప్పక హాజరు కావాలని మండల స్థాయి అధికారులు అందరూ వారి వారి ప్రగతి నివేదికలతో తప్పక హాజరుకావాలని ఆయన కోరడం జరిగింది.

## అక్రమ ట్రాన్స్ పార్మర్ల నిర్మాణాలకు నోటీసులు

మదనపల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పట్టణంలో రోడ్లకు అడ్డంగా నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ ట్రాన్స్ఫార్మర్లకు విద్యుత్ అధికారులు నోటీసులు జారీ చేయడం జరిగిందని బి వై ఎస్ అధ్యక్షులు పునీత్ తెలిపారు. బహుజన్ యువసేన కార్యాలయం నందు గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బహుజన్ యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ ఇటీవల బహుజన్ యువసేన బివైస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నందు, సబ్ కలెక్టర్ కార్యాలయం నందు మదనపల్లి పట్టణంలో పలుచోట్ల మరియు ముఖ్యంగా సిటిఎం రోడ్ ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో కమర్షియల్ పర్పస్ కొరకు తీసుకున్న ట్రాన్స్ఫారాలను నియమ నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుకు అడ్డంగా, ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన ట్రాన్స్ఫారాలను వెంటనే తొలగించి ట్రాఫిక్ సమస్యను నివారించాలని నిరసన కార్యక్రమాలు చేపట్టి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లు స్పందించి ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులకు సిఫారసు చేయగా వారు వెంటనే నిబంధనలకు విరుద్ధంగా ట్రాన్స్ఫారాలను నిర్మించిన వారికి నోటీసులు పంపించడం జరిగిందని, దీనిపై సబ్ కలెక్టర్, కమిషనర్, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని పునీత్ అన్నారు, ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు శ్రీనివాసులు, శశి కుమార్, హరికుమార్, వినయ్, నితీష్, ఉదయ్, కుమార్, సందీప్, శశి, భాను పాల్గొన్నారు.

### ఉగ్రదాడులను ఖండించిన అడ్వకేట్ బార్ అసోసియేషన్



మైదుకూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:

కాశ్మీర్‌లోని పహల్ గామ్ వద్ద అమాయక భారతీయ ప్రజలమీద ఉగ్రవాదులు జరిపిన ఉన్మాద కాల్పుల్లో 28 మంది ప్రజల దుర్మరణం పట్ల నిరసన తెలుపుతూ ఘనంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మైదుకూరు అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ర్యాలీలో ఉగ్రవాదులు నశించాలి, పాకిస్తాన్ డౌన్ డౌన్ అని నినాదాలు ఇస్తూ మోటారు సైకిల్స్ మీద కోర్టు నుండి ర్యాలీ గా బయలుదేరారు. మొదట అడ్వకేట్స్ బార్ లో కాశ్మీర్ లో పహాల్గావ్ వద్ద అమాయక భారతీయ ప్రజలమీద విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మందికి పైగా హత్యలు చేసిన పాక్ ఉగ్రవాదుల దుచర్య, దుర్మార్గం, ఉన్మాద సంఘటన గురించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అడ్వకేట్స్ ప్రసంగిస్తూ ముక్తకంఠం తో ఖండించారు. అలాగే ఈ సందర్భంగా బార్ సీనియర్ సభ్యులు, శ్రీనివాసులు, ఆర్.శ్రీనివాసులు, జ్వల నరసింహ శర్మ, కోనేటి శ్రీనివాసులు, నాగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, కామానూరు శ్రీనివాసులు, నారాయణ రెడ్డి, బాలవేంకటయ్య, దాసరి బాబు, పట్టాభి రాముడు, పుల్లయ్య, మునిరత్నం, రేవతి, రమణ, ఇమామ్ భాష, అబ్దుల్లా, కరీముల్లా, యన్.శ్రీనివాసులు, బి.శ్రీనివాసులు, వీరఆంజనేయులు, ఆనందకుమార్ తదితరులతో పాటు బార్ అధ్యక్షులు సోమేసుల శివప్రసాద్, జనరల్ సెక్రటరీ ఆకుల వెంకట శివరామ్ లు ప్రసగించారు. అనంతరం రాజాశ్రీ కోర్టు హాల్ నందు మరియు బార్ హాల్ లో మరణించిన వారికి అశ్రునివాళి ద్వారా శ్రద్ధాంజలి సమర్పించారు. తర్వాత బార్ అసోసియేషన్ సభ్యులందరూ మోటారు సైకిల్ లలో మైదుకూరు నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి నినాదాలు చేస్తూ ఉగ్రవాదుల కిరాతక చర్యలని ఖండిస్తూ నినదించారు. అలాగే అక్కడినుండి ర్యాలీగా వెళ్లి మైదుకూరు రెవెన్యూ తహసీల్దార్ వారికి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శివప్రసాద్ అడ్వకేట్ ఆఫీస్ తరపున లా స్టూడెంట్ గురుప్రసాద్, నాయబ్ రసూల్ మంచి సర్వీస్ ఇచ్చారు. దేశ సార్వాభౌమత్వం, సమగ్రత కోసం, జాతీయ సమైఖ్యత కోసం మైదుకూరు అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పట్ల మైదుకూరు పట్టణ ప్రజలు సంఘీభావం ప్రకటించారు.

## ఉగ్రవాదుల దాడి పిరికి పందల చర్య

చిట్వేలి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:



పకృతి అందాలను వీక్షించేందుకు జమ్మూ కాశ్మీర్ పహల్గాంకు వెళ్లిన విహార యాత్రికులపై బుధవారం ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు చేయడం పిరికిపందల చర్య అని భాజపా ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకేపాటి వెంకటరెడ్డి అన్నారు. గురువారం తాను మాట్లాడుతూ మతాల పేరుతో అమాయకుల ప్రాణాలు బలికొనడం రాక్షసత్వం అన్నారు. వారి మత గ్రంథాలు ఇవే నేర్పాయా..?? అని ప్రశ్నించారు. రోదసిలోకి అడుగుపెడుతున్న దేశాలను చూసి ఉగ్రవాద దేశాలు సిగ్గుపడాలన్నారు. మోడీ నాయకత్వంలో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయపడ్డ వారికి ఆకేపాటి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు.

## నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



**రామాపురం ఏప్రిల్ 24 ప్రభాతవార్త..**

మండలంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రామాపురం మండలం, శుద్ధమల గ్రామం, ఓబుల్ రెడ్డిగారిపల్లెలో 20 లక్షల రూపాయలతో త్రాగునీటి బోరు, పైప్ లైన్ నిర్మాణ పనులను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రామాపురం మండలంలో ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నడు లేని విధంగా మండలంలోని ప్రతి గ్రామానికి శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామీణ ప్రాంతాలలో నీటి సమస్య పరిష్కారానికి మంత్రి కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. నేడు ఓబుల్ రెడ్డిగారిపల్లె గ్రామానికి బోర్ తో పాటు 3 కిలోమీటర్ల మేర పైప్ లైన్ తో నీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. తాగునీటి సమస్య ఉన్న ప్రతి గ్రామాన్ని గుర్తించి నీటి సమస్య పరిష్కరించాలని మంత్రివర్యులు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా 230 బోర్డులు వేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో మరిన్ని బోర్లు వేసి శాశ్వత నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం నీటి సౌలభ్యం లేని ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

**బిందెలకతో మహిళలకు నీళ్లు పట్టించిన మంత్రి**

ఓబుల్ రెడ్డి గారిపల్లెలో స్కీమ్ బోర్డు ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమీపంలోని కుళాయి వద్ద కొల్లాయిని ఓపెన్ చేసి మహిళలకు బిందెలతో నీళ్లు పట్టించారు. దీంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఓబుల్ రెడ్డి పల్లె ప్రజలు గజమాలతో ఘన స్వాగతం పలికారు.

## వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి






**లక్కిరెడ్డిపల్లె : ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది పేదలు వైద్యం పొందేందుకు ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తుంటారని డాక్టర్లు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వైద్యులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. దేవుడు తర్వాత దేవుడిగా భావించే డాక్టర్లు అందరూ కూడా పేదవారి పట్ల మానవతా దృక్పథంతో మంచి వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులలో మంచి వైద్యం అందుతుందనే నమ్మకాన్ని ప్రజలలో కల్పించాలన్నారు. లక్కిరెడ్డిపల్లె కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న డాక్టర్లు సిబ్బందికి ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు. అనంతరం హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ లు వెంకటరామరాజు భాస్కర్ రెడ్డి రెడ్డమ్మలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల యువ నాయకులు మదన్ మోహన్, ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు, మాజీ జడ్పిటిసి రెడ్డయ్య యాదవ్, యాగంటి పాపయ్య, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, షేక్ ఆరీఫ్, భాస్కర్ రెడ్డి, రెడ్డెమ్మ, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో
## బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల హవా

**బద్వేలు అర్బన్ ,ఏప్రిల్ 24 , ప్రభాతవార్త**



బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి జడ్పి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ హవాను చాటారు . పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఏ దక్షిత 591 మార్కులు, నాగ నిత్య 582 మార్కులు, పఠాన్ తన్వీర్ హుస్సేన్ 578 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి తమ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించడం అభినందనీయమని రాబోవు రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధించేందుకు తమ ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఇంతటి ఘన విజయానికి కారకులైన ఉపాధ్యాయ బృందాన్ని అలాగే విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి



**లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 24: ప్రభాతవార్త**

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం లక్కిరెడ్డిపల్లె తహసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజల దాహం తీర్చేందుకు ప్రజలకు అందుబాటులో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు మదన్మోహన్, మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య యాదవ్, మాజీ ఏఐసీసీ ఛైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకర pu జయరాం, doctor సెల్ ప్రధాన కార్యదర్శి రాజంపేట smd షఫీ నాయక్ ఎమ్మార్వో, ఎమ్మార్వో ఆఫీస్ స్టాఫ్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభకు నిలయం శ్రీ సరస్వతి నిలయం

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**



బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్ లో ఉన్న శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తమ ప్రతిభను చాటి పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చారు. ఇందులో భాగంగా 600 మార్కులకు గాను ఎన్ వెంకట సాయి 581, విష్ణువర్ధన్ 579, భార్గవ్ కుమార్ 578, రూపేష్ కుమార్ 568, నరేంద్ర 566 ,స్నేహిత రెడ్డి 566, భార్గవి 560, భవ్యశ్రీ 552, ఉదయ్ పవన్ 548 ,రేష్మ 541 ,సురేందర్ రెడ్డి 539, సురేష్ కుమార్ 523 ,నాగమణి 522 ,పృద్వి 504 మహమ్మద్ 503 మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ500 మార్కులు సాధించిన విద్యార్థులు అనేకమంది ఉన్నారని వారందరికీ తన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలంటే పదవ తరగతి మార్కులు అత్యంత కీలకమని ఈ మేరకు తమ పాఠశాల విద్యార్థులు ఈ ఘనతను సాధించడం ఎంతో గర్వంగా ఉందని ఇందుకు కృషి చేసిన ప్రతి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే రానున్న రోజులలో విద్యార్థులు మరింత ప్రతిభను సాధించాలా వారిని వెన్ను తట్టి ప్రోత్సహించేందుకు తమ పాఠశాల ఎప్పుడు ముందుంటుంది అన్నారు . అనంతరం గౌరవ సలహాదారులు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు క్రమశిక్షణతో కూడినటువంటి విధంగా, ప్రణాళిక బద్ధంగా ,ఇష్టముతో కష్టపడి మంచిగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మరియు చదువులు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మరియు ఉపాధ్యాయులు కరీం భాషా ,కిరణ్ కుమార్, మల్లిఖార్జున ,ప్రతాప్ ,రవీంద్ర మార్టీనా, సుజాత, అపర్ణ, సునీత, సుప్రియ మరియు మోనిక తదితర ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

## అంగరంగ వైభవంగా జరిగిన విశ్వం సీ.బీ.ఎస్.ఈ. పాఠశాల వార్షికోత్సవం



**కురబలకోట ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

విశ్వం స్కూల్ దితీలీని వార్షిక దినోత్సవం 23/04/25న జరిగింది, ఇందులో మా విద్యార్థుల వారి ప్రతిభను మరియు విజయాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నృత్యం, సంగీతం, నాటకం, కరాటే, పిరమిడ్‌లు మరియు కళా ప్రదర్శనలు వంటి ఎన్నో ప్రదర్శనలు జరిగాయి.పీపాల్ గ్రూవ్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ విరాజ్ నాయుడు విద్యార్థుల గురించి ప్రసంగిస్తూ, విద్యార్థులు రాణించడానికి ఎంతో కృషి చేయాలని మరియు మంచి పేరెంటింగ్ ద్వారా వారి భవిష్యత్తును రూపొందించడంలో విద్య యొక్క ప్రాముఖ్యతను గురించి నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆకర్షణీయమైన ప్రదర్శనలు చేశారు, మరియు 202425 సంవత్సరానికి వారి విద్యా పనితీరుకు ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు మరియు ధృవపత్రాల పంపిణీ చేయడం జరిగింది. ఈ విన్యాసాలలో రామాయణ కథ ముఖ్య కార్యక్రమంగా వివరించడం జరిగింది. విద్యార్థులు తయారు చేసిన ప్రత్యేకమైన ఉత్పత్తులు కళా ప్రదర్శనను చాటుకున్నాయి. కళాత్మక విద్యను పెంపొందించే నినాదంతో ఆర్ట్ డిపార్ట్‌మెంట్ అధిపతి బినోద్ మాలిక్ తన బృందానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ వార్షిక దినోత్సవ వేడుక ముగిసింది. ఈ కార్యక్రమం గొప్ప విజయాన్ని సాధించి, విద్యార్థులలో ప్రతిభ మరియు సృజనాత్మకతను పెంపొందించడంలో పాఠశాల నిబద్ధతను హైలైట్ చేసింది.ఈ కార్యక్రమంలో విశ్వం విద్యాసంస్థల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి విద్యార్థుల ఎనర్జిటిక్ పెర్ఫార్మన్స్ ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ జే. రోస్లిన్ ప్రియా పీపుల్ ట్రీ స్కూల్ ప్రిన్సిపల్ విరాజ్ నాయుడుకి అతని కుటుంబ సభ్యులకు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత ఎం. ప్రభాకర్ రెడ్డికి వారి కుమార్తె ఎం. నందిని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు మరియు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.

## క్రమశిక్షణతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**రాజు విద్యాసంస్థల డైరెక్టర్ చమర్తి లోకేష్**




**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

విద్యార్థులు కష్టమైనా ఇష్టంతో చదివి క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాజు విద్యాసంస్థల డైరెక్టర్ చమర్తి లోకేష్ అన్నారు. రాజంపేట రాజు హై స్కూల్లో అత్యంత మార్కులు 10వ తరగతి పరీక్షల్లో సాధించిన విద్యార్థులకు గురువారం ప్రోత్సాహక బహుమతులను లోకేష్ , సీఈవో జి.రఘురామరాజు, ప్రిన్సిపల్ వి.మోహన్ రెడ్డిలతో కలసి అందజేశారు. స్థానిక రాజు హైస్కూల్లో గురువారం 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ అభినందన సభకు విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు విచ్చేశారు.వారికి ముందుగా స్కూల్ తరఫున బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతిలో అటు తల్లిదండ్రులు ఇటు అధ్యాపక బృందం బాధ్యత గణనీయమని అన్నారు. విద్యార్థులను ఉన్నత స్థితికి తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయులు చేసే ప్రయత్నంలో విద్యార్థులు తల్లిదండ్రులు భాగస్వామ్యం అయితే వారికి ఎదురు ఉండదన్నారు.. ప్రతి విద్యార్థి క్లాసులో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను అత్యంత శ్రద్ధతో వినడమే కాకుండా వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రథమ సోపానమన్నారు.బోధనను ఆవలింపు చేసుకుని వాటిని పరీక్షల సమయంలో పొందుపరచడం ద్వితీయ సోపానం అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి మంచి నడవడిక అవసరం అన్నారు.. విద్యార్థులు ఉన్నతంగా రాణించేందుకు ప్రతి తల్లిదండ్రి కృషి చేయాలి అన్నారు.తమ పాఠశాలలోని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించడానికి విద్యార్థులు తల్లిదండ్రులు అందించిన సహకారం మరువలేనిది అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యనందించడంలో రాజు హై స్కూల్ ఎప్పుడు ప్రథమ స్థానంలో నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఆదిత్య కళాశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**మదనపల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డు వలసపల్లి వద్ద ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మత్తు మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. నషా ముక్త భారత్ అభియాన్ (మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాలు)పై అవగాహన కార్యక్రమం. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు కెరియర్ గార్డెన్ సెల్ ఆధ్వర్యంలో నషా ముక్తి భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ వి కృష్ణ కిషోర్ అసిస్టెంట్ డైరెక్టర్ అన్నమయ్య జిల్లా , ఎం ఉదయ మోహన్ రెడ్డి సెక్రటరీ వెలుగు స్కూల్, మదనపల్లి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కృష్ణ కిషోర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వ్యక్తిగత జీవితంలోనే కాదు కుటుంబాన్ని సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తాయని,విద్యార్థులు దుష్ప్రభావాల నుంచి దూరంగా ఉండాలని పేర్కొన్నారు. శ్రీ ఉదయ మోహన్ రెడ్డి తన ప్రసంగంలో యువతపై మత్తు పదార్థాల ప్రభావాన్ని వివరించారు ఒక్కసారి మత్తు పదార్థాలకు బానిసైతే అలవాటు నుండి బయటపడడం చాలా కష్టమని అలాగే భవిష్యత్తు గురించి బాధ్యతగా ఆలోచించాలని వివరించారు. మరియు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగారెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలు విద్యార్థుల లక్ష్యాన్ని దూరం చేస్తాయని చెప్పారు ఈరోజు మీరు తీసుకునే నిర్ణయాలు రేపటి విజయానికి బాటలు వేస్తాయని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కే సతీష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారివై అరుణ్ కుమార్ రెడ్డి, కెరియర్ గైడెన్స్ సెల్ ఇంచార్జ్ కె ఈశ్వర్ రెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి అత్యంత దారుణం

**; ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక.**

**బద్వేలు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**

కాశ్మీర్ లోని పెహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి భారతీయుల్ని అత్యంత కిరాతకంగా కాల్చి చంపడం దుర్మార్గమైన చర్య అని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. ఈ చర్యను నిరసిస్తూ గురువారం సాయంత్రం బద్వేలులోని బాలుర ఉన్నత పాఠశాల నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు మాదన విజయకుమార్, జి.వెంకట సుబ్బారెడ్డి , ఎం.రవిశంకర్, చింతం రెడ్డి రామచంద్రారెడ్డి, ఆవుల వెంకట్, మేక అంకయ్యలు మాట్లాడుతూ కాశ్మీర్ లోని పెహల్గాంలో అత్యంత పాశవికంగా ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారన్నారు. ఈ దాడి దేశ సార్వభౌమాధికారం పై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామన్నారు. నేరుగా ఎదుర్కోలేక ఇలా దొంగ దాడులకు దిగడం పిరికిపందల చర్య అని వారు విమర్శించారు. ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన పౌరుల కుటుంబాలకు యావత్ దేశం సంఘీభావం ప్రకటించాలన్నారు. మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎన్.వెంకటసుబ్బయ్య, తిరుపాల్ రెడ్డి, చెన్న కృష్ణ, సుధాకర్, ఈశ్వరయ్య, చల్లా నరసింహారెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎం.శివకుమార్, శశిధర్ కుమార్, రమేష్ రాజా, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథ స్వామి కోనేరు ప్రారంభ వేడుకలు



రంగనాథ స్వామి కోనేరు ను ప్రారంభిస్తున్న దృశ్యం

**పులివెందుల,ఏప్రిల్ 24,ప్రభాత వార్త:**

పులివెందులలో వెలసిన ప్రాచీన శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో నూతనంగా 68 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కోనేరు ప్రారంభ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు ఆయన శ్రీరంగనాథ స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణరాజ్ శర్మ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో ఆలయ చైర్మన్ చింతకుంట సుధాకర్ రెడ్డి ,ఈవో వెంకటరమణలు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ ఆలయ కమిటీ సభ్యుల నేతృత్వంలో కోనేరు వద్ద శ్రీదేవి భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి జలహారతి ఇచ్చారు. కోనేటి వద్ద టెంకాయ కొట్టి పూజా కార్యక్రమాల్లో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో ఆలయాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూరు చేయడం జరిగింది అన్నారు. పురాతన శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయంలో కోనేటి సౌకర్యం స్వామివారి సేవలకు అందుబాటులోకి రావడం సంతోషమని వ్యాఖ్యానించారు. ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణ, శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాదులు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైకాపా నాయకులు హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్లు కోడి రమణ, బ్రాహ్మణపల్లి మహేశ్వర్ రెడ్డి, కిషోర్ , చంద్రమోళి, కొంగనపల్లి రవి, పద్మనాభ రెడ్డి, సూరి, సోపాల వీర, పోతూరి రసూల్, ఆర్డీసీఎస్ నాయకులు కాకర్ల సర్వోత్తమ రెడ్డి, సురేంద్ర నాథ్ రెడ్డి ,లక్ష్మీ భార్గవి, లింగాల వైకాపా నాయకులు అంబక పల్లె బాబు రెడ్డి, కోళ్ల భాస్కర్, మాధవాచారి, దశరథ రామ్ రెడ్డి, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిట్స్ విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ



**కురబలకోట ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల నందు ఏం.బి.ఏ మరియు ఎంసీఏ రెండవ సంవత్సరం చదువుతున్న 19 మంది విద్యార్థులకు పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ కోసం జాతీయ స్కాలర్షిప్‌ను ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. రెండవ సంవత్సరము ఏం.బి.ఏ చదువుతున్న ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 1,50,000 (ఒక లక్ష యాభై వేలు) మరియు ఎం.సీ.ఏ చదువుతున్న 13 మందికి ఒక్కొక్కరికి 3,00,000(మూడు లక్షల రూపాయలు) మరియు ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 1,50,000 (ఒక లక్ష యాభై వేలు)అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. దీని మొత్తం 49,50,000 లుగా అందజేసినట్లు ఆయన అన్నారు. ఈ స్కాలర్‌షిప్ ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి మరియు వారి కెరీర్‌లలో రాణించడానికి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు ఈ స్కాలర్షిప్ లు అందజేసినట్లు ఆయన అన్నారు. స్కాలర్షిప్ లు పొందిన విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా, మోలాలి, అధ్యాపకులు మరియు సిబ్బంది అభినందనలు తెలియజేసారు.

## అమాయక పర్యాటకులపై ఉగ్రదాడి అమానుషం



**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:**

జమ్మూ కాశ్మీర్లో పహాల్గాంలో అమాయక పర్యాటకులపై జరిగిన అమానుష ఉగ్రదాడిని ఖండిస్తున్నామని, ఇది పిరికిపందల చర్య అని జనసేన నాయకులు జీవీ. రమణ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజులు నిరసన కార్యక్రమాలలో భాగంగా భాగంగా గురువారం కడపలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా నాయకులు జివి.రమణ మాట్లాడుతూ అమాయకులైన హిందూ పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్చి చంపిన ఉగ్రవాదులను భద్రతా దళాలు వేటాడి మట్టు పెట్టాలని కేంద్రాన్ని కోరారు. దేశంలో అశాంతిని సృష్టించాలని ఉద్దేశంతో అమాయక పర్యాటకులపై జరిపిన ఈ దాడి మానవత్వం పై జరిగిన దాడిగా భావించాలన్నారు. ఈ దారుణ ఘటన మనం ఊహించని విధంగా కుటుంబాల హృదయాలను కలిసి వేసిందన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశాన్ని గర్వపడేలా ప్రజాస్వామ్య విలువల కోసం, శాంతి కోసం జనసేన పోరాడుతుందన్నారు. ఈ దేశాన్ని ప్రేమించే ప్రతి పౌరుడు, యువకులు మేల్కొని విక్రమ్ మూకలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రవీంద్రబాబు, బలిశెట్టి సాయి, గజ్జల సాయి, ఉంగరాల విజయ్, ఆకుల గోపి, తోటా సుమన్, భరత్, ఉపేంద్ర, బాలాజీ, వినయ్, తేజ, బాబు, లోహి, రాజా పాల్గొన్నారు.

## మండల టాపర్గా సిద్దవరం బాలిక



**పెనగలూరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

మండలంలోని ఎగువ సిద్దవరం గ్రామానికి చెందిన గోపి జాహ్నవి టెన్త్‌లో 586 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. తిరుపతిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుకుంటూ మార్చిలో జరిగిన టెన్త్ పరీక్షలు రాసింది. బుధవారం వెలువడిన ఫలితాలలో ఆమె మండల టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులు ఈశ్వరమ్మ న్యాయవాది రెడ్డయ్య దంపతులను మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరిసిన ఆణిముత్యం

**- నూలివీడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి పదిలో 582 మార్కులు**

**- అభినందించిన విద్యాధికారి శ్రీనివాసులు**

**గాలివీడు, ఏప్రిల్ 24(ప్రభాతవార్త):**



ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో నూలివీడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మేడిశెట్టి మీనాక్షి 582 మార్కులు సాధించి శభాష్ అనిపించుకుంది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాసులు స్థానిక ఎంఆర్సీ కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించారు. ప్రతిభ కనపరిచిన వారిలో గాలివీడు బాయ్స్ హైస్కూల్ విద్యార్థి సి.కౌశిల్‌కుమార్ 578, గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని కె.నాగేశ్వరి 576, ఉర్దూ స్కూల్ విద్యార్థిని తస్లీమ్ 538, ఎగువగొట్టివీడు హైస్కూల్ విద్యార్థి ఏ.మనీషా 568, గాండ్లపల్లి హైస్కూల్ విద్యార్థి నాగశృతి 550 మార్కులు సాధించారు. అనంతరం ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నూలివీడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య విద్యార్థుల విజయం

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**



అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఈ ఈ ఈ విభాగానికి చెందిన విద్యార్థినులు బి. కీర్తి, ఎ. హర్షవీణలు రెండు జాతీయ స్థాయి సాంకేతిక కార్యక్రమాల్లో తమ ప్రతిభను చాటుతూ ప్రతిష్టాత్మక విజయం సాధించారు. వీరు ఎంఐటిఎస్ మదనపల్లె వారు నిర్వహించిన ఏవన్ డే నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపో సీఎం – తెరా 2కె 25లో ప్రాజెక్ట్ ఎక్స్పో మరియు పేపర్ ప్రెజెంటేషన్ విభాగాల్లో మొదటి బహుమతిని గెలుచుకున్నారు. అనంతరం కె ఎస్ ఆర్ ఎం కడప నిర్వహించిన కోనెక్ట్ 2కె 25" లోనూ అదే విభాగాల్లో మొదటి బహుమతిని సాధించి విశ్వవిద్యాలయం ఖ్యాతిని మరింత పెంచారు.విద్యార్థుల ఈ ఘన విజయాన్ని వైస్ చాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి , ప్రో చాన్సలర్ సి. అభిషేక్ రెడ్డి , రిజిస్ట్రార్ డా. ఎస్. మల్లికార్జున రావు , ప్రిన్సిపల్ డా. ఎస్.ఎం.వి. నారాయణ , మరియు ఈ ఈ ఈ విభాగాధిపతి డా. ఎం. పద్మలలిత హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ విజయం విద్యార్థుల కృషి, నైపుణ్యం, మరియు పట్టుదలకి ప్రతిబింబమని అధికారులు పేర్కొన్నారు. ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని, విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి ఉపయుక్తంగా ఉంటాయని వారు అభిప్రాయపడ్డారు.

## వేంపల్లి తేజ పాఠశాలలో
## ఎస్ఎస్‌ఎస్సిలో అద్భుతమైన ఫలితాలు

**వేంపల్లి, ఏప్రిల్ 24(ప్రభాతవార్త)**



బుధవారం విడుదల చేసిన ఎస్ఎస్ఎస్సి లో అద్భుతమైన ఫలితాలు సాధించినట్లు ఆ పాఠశాల కరెస్పాండంట్ మహదేవారెడ్డి హెచ్ ఎం నాగశ్వరమ్మా తెలిపారు..అందులో భాగంగా మోలాలి ఎస్ఎస్ఎస్సి ఫలితాలలో 581/600 అలాగే నితిన్ 547/600 గంగాప్రసన్న 545/600 సాధించారన్నారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందిస్తూ బహుమతులు అందజేశారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయుల కు విద్యార్థుల కు వారు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో మరెన్ని విజయాలు సాధించాలని కోరారు.

## అనాధ వృద్ధులకు అన్నదానం అభినందనీయం

**బద్వేలు అర్బన్ ,ఏప్రిల్ 24, ప్రభాతవార్త**

పట్టణంలోని ఆనంద నిలయం అనాధ వృద్ధాశ్రమంలోని అనాధ వృద్ధులకు అన్నదానం చేయడం అభినందనీయమని ఆశ్రమ నిర్వాహకులు అన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వెంకట్ మెగా ఈవెంట్స్ ఆర్గనైజర్ వెంకట్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ప్రతి ఒక్కరు అనాధ వృద్ధులకు తమ చేతనైన సహాయం అందించాలని, అలాగే తోటి వారికి సాయపడే గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. తన వంతు సహాయంగా నేడు అనాధలకు అన్నదానం చేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మంచినీటి చలివేంద్రం వద్ద సుమారు 4,00 మందికి పైగా ప్రజలకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వీ సుబ్బారావు మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ శ్రీకాకుళం వెంకటసుబ్బయ్య (ఉక్కుమనిషి) పెద్ది మెన్స్ వేర్ పెద్ది సుధాకర్, శివ మొబైల్స్ వల్లంకొండు శివకుమార్ తో పాటు పలువురి చేతుల మీదుగా పలువురు ప్రజలకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,